క్లుప్తంగా

డీఏ బకాయిలు చెల్లించాలి



మాట్లాడుతున్న మోహన్‌రావు

ఆమదాలవలస: పింఛన్‌దారులకు బకాయిపడిన డీఏలను ప్రభుత్వం చెల్లించాలని ఆమదాలవలస పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు బొడ్డేపల్లి మోహన్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక అయ్యప్పస్వామి ఆలయం ఆవరణలో శుక్రవారం పెన్షనర్ల సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 11వ, 12వ పీఆర్సీలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్దనరావు, కోశాధికారి హెచ్.వి.సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు డి.లక్ష్మణరావు, ఎస్.చంద్రఖర్‌రావు, పి.భానూజీరావు పాల్గొన్నారు.

చిట్టివలసలో వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చిట్టివలస గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. మెడికవర్ ఆస్పత్రి వైద్యులు సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో జలుమూరు రవిబాబు, వైద్యులు కోటి, చైతన్య, నిఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీకి పెరిగిన ఆదాయం



మాట్లాడుతున్న శంకర్

నరసన్నపేట: మేజరు పంచాయతీ నరసన్నపేటలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ వ్యాపారసంస్థల నిర్వహణ కోసం వేలం నిర్వహించగా గతంలో కంటే ఆదాయం పెరిగిందని సర్పంచ్ బూరల్లి శంకర్ శుక్రవారం తెలిపారు. నిబంధనల మేరకు రెండు రోజులు వేలం పాట నిర్వహించామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ. 19.8 లక్షలు రాగా తాజాగా నిర్వహించిన వేలంలో రూ. 30.10 లక్షలు వచ్చిందన్నారు. సుమారు రూ. 10 లక్షలు పెరిగిందన్నారు. వీటిలో డైలీ మార్కెట్ రూ. 19 లక్షలు, చేపల మార్కెట్ రూ. 2 లక్షలు, వారపు సంత రూ. 3 లక్షలు కార్ట్ అండ్ బులక్ రూ. 6.10 లక్షలకు ఖరారు చేశామన్నారు. ఇళ్ల పన్నుల వసూళ్లపై కూడా ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పాతపట్నం: పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని పెద్దసీది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.రామమూర్తి అన్నారు. టెన్త్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పాఠశాలకు మంచి చరిత్ర ఉందని, ఇక్కడ చదివినవారిలో ఎక్కువ మంది మంచి ఉద్యోగులు సంపాదించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల జానపద, సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రెగెటి మధుసూదనరావు, కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడివలస విద్యార్థికి రూ.50 వేలు నగదు ప్రోత్సాహకం



నగదు బహుమతిని అందుకుంటున్న ఢిల్లీశ్వరి

పొందూరు: మండలంలోని తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న గురుగుబెల్లి ఢిల్లీశ్వరి స్ఫూర్తిదాయక ప్రసంగానికి మరోసారి గుర్తింపు వచ్చింది. హైదరాబాద్‌లోని పుల్లారెడ్డి కళాశాల యాజమాన్యం ఏర్పాటుచేసిన అభినందన సభలో రూ.50 వేల నగదు బహుమతితో సత్కరించారు. ఆమెకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు రావాడ పాపారావు మాస్టారుకు రూ. 5 వేలు అందించి అభినందించారు. 2020 జనవరిలో జరిగిన అమ్మఒడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఢిల్లీశ్వరి ప్రసంగించిన వివేకానంద స్వామి స్ఫూర్తిదాయక ప్రసంగం ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. గతంలో అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) నిర్వాహకులు రూ. 1.50 లక్షల నగదు బహుమతిని అందించిన సంగతి తెలిసిందే.

వైఎస్సార్‌సీపీదే మళ్లీ అధికారం



మహిళలకు ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

- మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం
- 'ఆసరా'సంబరాల్లో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: రాజకీయాలు వద్దనుకునేంత వరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా మనందరి ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి రాబోతోందన్నారు. బెలమర జంక్షన్‌లో శుక్రవారం నిర్వహించిన మూడో విడత వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. టీడీపీ నాయకులు వాపును చూసి బలుపు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. శాసనమండలిలో గతంలోకంటే సంఖ్యాపరంగా బలం తగ్గిన తరువాత కూడా తమకు బలం పెరిగిందని సంబరాలు చేసుకోవటం చూస్తుంటే వారిని ఏమనలో అర్థం కావటం లేదన్నారు. సిగ్గులేకుండా గతంలో 23 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారన్నారు.



సభకు తరలివచ్చిన డ్వాక్రా మహిళలు

అలాగే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి చెందిన 23 మందినే అసెంబ్లీకి పంపించారన్నారు. అయినా చంద్రబాబులో మార్పులేదని.. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యేను కొనుగోలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కేవలం నాలుగు స్థానాలకే పరిమితమైనా ఆశ్చర్యపడనవసరం లేన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతి కోసం నిత్యం కృషి చేస్తుంటే అభినందించాల్సిన విపక్షం దిగజారుడు కార్యక్రమాలతో ప్రజల్లో మరింత చులకన అవుతోందన్నారు. సంక్షేమ పథకాల్లో అగ్రభాగం మహిళలకే ఖర్చుచేస్తున్న రాష్ట్రంగా ఇప్పటికే రికార్డు సాధించామని కృష్ణదాస్ అన్నారు. గతంలో డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు నోటీసులు ఇచ్చిన చంద్రబాబుకు.. ఇప్పుడు మహిళల అప్పును బాధ్యతగా చెల్లిస్తూ ఆసరాగా నిలిచిన జగన్‌తో ఎప్పటికీ పోల్చుకోలేమని చెప్పారు. వీరిద్దరికీ సంక్షేమ పథకాలు అందించటంలో నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. తన తుదిశ్వాస వరకు జగన్‌తోనే కొనసాగుతానని కృష్ణదాస్ స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతాడ మంజు మాట్లాడుతూ.. ఆసరా డబ్బులను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల్లో వెలుగులు నింపుకోవాలని సూచించారు. మన పిల్లలకు మేనమామగా, అవ్వాతాతలకు ముద్దుల మనవడిగా, మనందరికీ అన్నదమ్ముడిగా, రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ పెద్దకొడుకుగా బాధ్యతగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రుణం తీర్చుకోవటానికి అందరం ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. మండలపరిషత్ అధ్యక్షురాలు ముద్దాడ దమయంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండలపరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో ఈశ్వరరావు, ఏపీఎం రాజారావు, మండల పార్టీ అధ్యక్షుడు కణితి క్రిష్ణ, మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కణితి అరుణకుమారి, యువజన, రైతు, ఎస్సీ సెల్ అధ్యక్షులు రెంటికోట త్రినాథరావు, రావాడ అప్పన్నరాజు, కె.లక్ష్మణరావు, పార్టీ నాయకులు చింతు రాఘవరావు, చింతాడ ఉమామహేశ్వరరావు, లండ యర్రయ్య, సుంకరి రాంబాబు, కర్రి గౌరినాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న రాజశేఖర్‌రావు

ఆమదాలవలస రూరల్: గాజులకొల్లివలస పంచాయతీ పరిధి కామిరెడ్డిపేట గ్రామం సమీపంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురువుతోందని.. వాటిపై పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని గాజులకొల్లివలస పంచాయతీ శ్రీహరిపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బొడ్డేపల్లి రాజశేఖర్‌రావు కోరారు. ఈ మేరకు ఇన్‌చార్జి తహసీల్దార్ నాయక్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. సైలాడ రెవెన్యూ పరిధిలో 244–20 సర్వేనంబర్‌లో ఉన్న చెరువు గర్భాన్ని యంత్రాల సహాయంతో కప్పివేశారని, ఇదే రెవెన్యూ పరిధిలోని 237–83 సర్వే నంబర్‌లో ఉన్న శ్మశాన వాటికలో ఉన్న మిగులు భూమిని కామిరెడ్డిపేట గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జేసీబీతో చెరువు, శ్మశానవాటికలో ఉన్న భూమిని పూడ్చివేసి విక్రయాలు జరుపుతున్నారన్నారు.

ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

జలుమూరు: రాష్ట్రంలో నడుస్తున్నది రైతు పక్షపాత ప్రభుత్వమని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పాగోడు గ్రామంలో మేలు రకాల దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమే ఆధారమన్నారు. వీటిని అభివృద్ధి చేస్తేనే రైతుకు లాభసాటిగా ఉంటుందన్నారు. రైతులకు అన్ని రకాల ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం రాయితీపై మందులు, దాణ, మేలు రకాల జాతుల గడ్డిని అందజేస్తోందన్నారు. అలాగే లింగనిర్ధారణ పథకం ద్వారా ఆడదూడలు పుట్టేలా ఇంజక్షన్‌లు ఇస్తున్నారన్నారు. దీని ద్వారా 90 శాతం ఆడదూడలు పుట్టించాలన్నదే దీని ఉద్దేశమన్నారు. అనంతరం ప్రదర్శనలో ఉత్తమ దూడలను ఎంపిక చేసి వాటి యజమానులు బొమ్మాళి రాజారావు, ఎచ్చెర్ల పుణ్యేశ్‌లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జేడీ కిశోర్, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, డీడీలు శివ్వాల మన్మథరావు, వి.జయరాజ్, ఏడీ ఎం.లోకనాథం, స్థానిక సర్పంచ్ దామ మన్మథరావు, ఎంపీటీసీ సభ్యుడు రావాడ చందనబాబు, వైద్యులు ఎం.దీప్తి, పి.సంతోష్‌కుమార్, పి.రాధకమారి, కె.నారాయణమూర్తి, ఎం.ప్రజ్ఞచైతన్య పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేయాలి



పాతపట్నం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: ప్రజలకు మరింత చేరువై వారి మద్దతుతో 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండాను మరోసారి ఎగురవేసేలా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు లేనిపోని ప్రచారాలు చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాలన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. వీటికి నిదర్శనం గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను, మౌలిక సదుపాయాలను కల్పించారన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు గూడ ఎండయ్య, త్రినాథరావు, ఐదు మండలాల సచివాలయ కన్వీనర్లు సూర్యం, ప్రసాదరావు, రామక్రిష్ణ, రామారావు, ఉదయ్ కుమార్, పీఏసీఎస్ అధ్యక్షులు శ్యామ్‌సుందరావు, బాలరాజు, సూర్యనారాయణ, ప్రసాదరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



నరసన్నపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సంక్షేమాన్ని వివరించండి:ఎమ్మెల్యే కృష్ణదాస్

నరసన్నపేట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నాం.. వీటిని ప్రజలకు వివరించి వారి మనసులను ఆకట్టుకునే విధంగా గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పనిచేయాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజవకర్గస్థాయిలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే మన భవిష్యత్తు అన్నారు. ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలు వివరించాలన్నారు. ప్రతి ఇంటికీ రాజకీయలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇస్తున్నామనే విషయాన్ని తెలియజేయాలన్నారు. టీడీపీ నాయకుల లేనిపోని విమర్శలను వెంటనే తిప్పికొట్టాలని సూచించారు. రాబోవు ఎన్నికల్లో మీరే కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా.. సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇకపై 15 రోజులకు ఒకసారి సమీక్ష చేసుకుందామన్నారు. మరోసారి జగన్‌ను సీఎం చేసుకుందామన్నారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రాజేశ్వరరావు, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, మండల సచివాలయ కన్వీనర్లు సురంగి నర్సింగరావు, ధర్మాన జగన్, నక్క తులసీదాస్, నాయకులు ముద్దాడ బైరాగి నాయుడు, బార్ల వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ఘనంగా పాదుకా పట్టాభిషేకం



పాదుకాపట్టాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

జలుమూరు: లింగాలవలస పంచాయతీ ఉరికృష్ణమ్మపేటలోని కోదండ రామస్వామి ఆలయ 13 వార్షికోత్సవం, శ్రీరామనవమిని పురస్కరించుకుని శుక్రవారం శ్రీరామ పాదుకా పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు.

అర్చకులు అక్కాజ్యోష్యుల రమేష్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

3 నుంచి పింఛన్ల పంపిణీ

ఎల్.ఎన్.పేట: వైఎస్సార్ భరోసా పింఛన్ కానుక లబ్ధిదారులకు ఈ నెల మూడో తేదీ నుంచి పింఛన్లు పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో ఆర్.కాశీప్రసాద్ తెలిపారు. ఒకటో తేదీ బ్యాంకులకు ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావటంతో నాన్ వర్కింగ్ డేగా, 2వ తేదీ ఆదివారం కావటంతో సెలవు ఉంటుందన్నారు. దీంతో మూడో తేదీన బ్యాంకుల నుంచి నగదు తీసుకున్న తరువాత పింఛన్లు పంపిణీ జరుగుతోందని ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించాలన్నారు.

రూ. 9.01 లక్షలకు వేలం ఖరారు

పొందూరు: మేజర్ పంచాయతీలో రోజువారి మార్కెట్, ఆటోస్టాండ్, కమేశా నిర్వహణకు పంచాయతీ కార్యదర్శి రమేష్ శుక్రవారం వేలం పాటను శుక్రవారం నిర్వహించారు. రోజువారీ మార్కెట్‌ను అనకాపల్లి దేవి రూ. 8.30 లక్షలకు, ఆటోస్టాండ్‌ను ఎ.నాగరాజు రూ. 25 వేలకు, కమేశా నిర్వహించేందుకు మద్దిల రాధాకృష్ణ రూ. 56 వేలకు దక్కించుకున్నారని చెప్పారు.

పాతపట్నంలో 3.27 లక్షలకు..

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్ రోజువారి ఆశీలు, కార్లు, బస్టాండ్, కమేలా ఆశీలు వసూలుకు వేలం ఖరారు అయిందని ఈవో కె.కూర్మారావు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శిర్ల వేణుకుమారి అధ్యక్షతన ఈవోపీఆర్డీ ప్రసాద్ పండా సమక్షంలో వేలం పాటు నిర్వహించారు.

చదువులో రాణించాలి

సరుబుజ్జిలి: విద్యార్థులు చదువులో రాణించాలని ఎంఈవో డి.బాలరాజు అన్నారు. కొండవలస ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం, విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్ఎం మునగవలస శ్రీకాంత్, అధ్యాపకులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రం పరిశీలన

బూర్జ: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను త్వరగా నిర్మించి వినియోగంలోకి తేవాలని జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ అన్నారు. అల్లెన గ్రామంలోని సంపద కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తను వేర్వేరుగా గ్రీన్ అంబాసిడర్లకు ప్రజలు అందజేయాలన్నారు. డీపీఆర్సీ రిసోర్సుపర్సన్ పి.విజయలక్ష్మి, అల్లెన గ్రామ సర్పంచ్ జద్దు దివ్య, పంచాయతీ కార్యదర్శి కె.రాజారావు ఉన్నారు.

సీతారాముల విగ్రహాల తిరువీధి

ఎల్.ఎన్.పేట: కొమ్మువలస గ్రామంలోని కోదండరామాలయం వార్షికోత్సవ, శ్రీరామనవమి పూజల్లో భాగంగా శుక్రవారం సీతారాముల ఉత్సవ విగ్రహాలను తిరువీధి నిర్వహించారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే గొట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామ మందిరం ప్రతిష్ట పూజలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు తెలిపారు.

గిరిజనుల ఆందోళన

కొత్తూరు: బోయి, వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చవద్దంటూ ఏపీ గిరిజన సంఘం బంద్‌కు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా కొత్తూరు నాలుగు రోడ్లు కూడలిలో శుక్రవారం ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మక అప్పన్న, సవర సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సారవకోట: బోయి, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దంటూ మండల గిరిజన ఐక్యవేదిక నాయకులు తహసీల్దార్ ప్రవల్లికా ప్రియకు వినతిపత్రం అందించారు. ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి చౌదరి లక్ష్మీనారాయణ, మండలాధ్యక్షుడు జన్ని రామారావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన స్పీకర్ తమ్మినేని



సీఎం జగన్‌తో స్పీకర్ తమ్మినేని

ఆమదాలవలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని స్పీకర్ తమ్మినేని సీతారాం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమదాలవలస నియోజవర్గంలోని పలు సమస్యలను సీఎం దృష్టికి తమ్మినేని తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని విన్నవించారు. నాలుగేళ్లుగా నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సాధించిన ప్రగతిని సీఎంకు వివరించారు. మడ్డువలస జలాశయం రెండో దశ నిర్మాణ పనుల శంకుస్థాపనకు సీఎంను ఆహ్వానించినట్లు స్పీకర్ తెలిపారు. ఖాదీ క్లబ్‌ల ఏర్పాటుకు సంబంధించిన చర్యలను వివరించారు. వీటి ఏర్పాటు వలన ఖాదీ వస్త్ర పరిశ్రమకు కలిగే ప్రయోజనాన్ని సీఎంకు వివరించినట్టు స్పీకర్ చెప్పారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సీఎం హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా పాలన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హాజరైన మహిళలు

కొత్తూరు: మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు శుక్రవారం జరిగాయి. మూడో విడత వైఎస్సార్ ఆసరా కింద మండలంలోని 1052 సంఘాలకు మంజూరైన రూ. 5.94 కోట్ల చెక్కును ఈ సందర్భంగా అందజేశారు. ఏపీఎం త్రినాథమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు అర్థికాభివృద్ధి చెందాలనే ఆశయంతో ప్రతిసంక్షేమ పథకాన్ని మహిళల పేరున సీఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు. గతంలో మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తానని చెప్పి అధికారం చేపట్టిన చంద్రబాబు.. హామీ మేరకు మాఫీ చేయకపోవడంతో మహిళా సంఘాల సభ్యులు అప్పుల్లో కూరుకుపోయారన్నారు. ఈ విషయాన్ని ప్రజా సంకల్పయాత్రలో గుర్తించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రుణాలు మాఫీ చేస్తానని ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ అసరా పేరుతో మాఫీ చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను టీడీపీ నేతలు చూసి ఓర్వలేక కోర్టుల్లో కేసులు వేసి నిలిపివేస్తున్నారన్నారు. ఎన్నికల పేరుతో టీడీపీ నాయకులు మీ ఇంటికి, మీ ఊరుకు వచ్చి మాయమాటలు చెబుతారని.. వారి మాటలు నమ్మవద్దని మహిళలకు హితవు పలికారు. ఇప్పుడు అమల్లో ఉన్న అన్ని సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే సీఎం జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి మహిళల సమక్షంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయం స్టాల్స్, ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే సందర్శించారు. కార్యక్రమములో డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, ఎంపీడీవో పావని, తహసీల్దార్ పి.బాల, ఈవోపీఆర్డీ కృష్ణారావు, డీపీఎం ఆర్‌వీ రమణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్‌లు పడాల కృష్ణవేణి, కుంచాల రత్నాలు, ఎంపీటీసీ సభ్యురాలు గండివలస రత్నకుమారి, పార్టీ నాయకులు బూర్లె శ్రీనివాసరావు, కలమట రమేష్, లోతుగెడ్డ తిరుపతిరావు, మెజ్జాడ చక్రపాణి, తోట కిరణ్‌కుమార్, పడాల లక్ష్మణరావు, కామక త్రినాథరావు, గండివలస ఆనందరావు, పంకజదాస్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

వాహనాల వేలం

సారవకోట: స్థానిక పోలీసుస్టేషన్లో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలకు అధికారులు వేలం నిర్వహించారు. వీటిని పాతపట్నానికి చెందిన రావాడ సోమేశ్వరరావు 31,506 రూపాయలకు దక్కించుకున్నట్లు ఎస్సై అప్పారావు తెలిపారు.

నేటి నుంచి కల్యాణ మహోత్సవాలు

నరసన్నపేట: బాలసీమలోని కోదండ రామస్వామి వారి కల్యాణ యాత్రా మహోత్సవాలు శనివారం నుంచి నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు ఆరంగి శ్రీను, ఆర్.శ్రీధర్ తెలిపారు. మొదటి రోజు కల్యాణం నిర్వహిస్తామన్నారు.

నేడు ఉర్లాంలో ఆసరా సంబరాలు

నరసన్నపేట: ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆసరా మూడో విడత సంబరాలు శనివారం నిర్వహిస్తున్నట్టు వెలుగు ఏపీ కొండలరావు, ఎంపీడీవో బి.మధుసూదనరావు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ హాజరవుతారన్నారు.

ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక

నరసన్నపేట: స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్‌కు రానున్న సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా తూలుగు మధుసూదనరావు, కార్యదర్శిగా రావాడ కొండలరావు, ట్రెజరర్‌గా ఎం.మంగాలక్ష్మి, ఉపాధ్యక్షునిగా డి.రాజకుమార్‌ను ఎన్నికయ్యారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

నరసన్నపేట: ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 85 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఎంపీపీ ఆరంగి మురళి శుక్రవారం పంపిణీ చేశారు. వీటిని కామేశ్వరపేటకు చెందిన గుప్త వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుని మండలానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఉర్లాం సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతు రామారావు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట: స్థానిక కేజీబీవీలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినులకు పరీక్ష సామగ్రిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్‌పర్సన్ ఎం.కె.మిశ్రో అందజేశారు. ఈ నెల మూడో తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థినులకు ఉపయోగపడే కిట్లు పంపిణీ చేశామని మిశ్రో చెప్పారు.

చార్జింగ్ బల్బులు పంపిణీ

కొత్తూరు: కొత్తూరు ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉంటున్న పదో తరగతి విద్యార్థులకు మండల దళిత మహాసభ తరపున శుక్రవారం చార్జింగ్ బల్బులను పంపిణీ చేశారు. మహాసభ అధ్యక్షుడు టొంపల తిరుపతిరావు, కన్వీనర్ పడాల నాగభూషణరావు తదితరులున్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

బూర్జ: కొల్లివలస, కురింపేట గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖాధికారి వి.రాజేశ్వరరావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈపాస్‌లో నమోదు చేసిన ఎరువుల వివరాలకు, వాస్తవ నిల్వల్లో వ్యత్యాసం ఉండకూడదన్నారు. ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి ఐఎఫ్ఎమ్స్ ఆధారంగా రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కేటాయింపు జరుగుతోందన్నారు. ఖరీఫ్ కోసం సుమారు 2500 మెట్రిక్ టన్నుల నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు మండలానికి అవసరం అవుతాయన్నారు.

పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

నరసన్నపేట: మహిళలు సమపాళ్లలో పోషకాహారం తీసుకోవడం ద్వారానే మెరుగైన ఆరోగ్యం సాధ్యమని ఏసీడీపీవో అనూరాధ అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మడపాం సెక్టార్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ ఎరుకోడు, ఎంపీటీసీ సభ్యుడు రువ్వ వాసు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అల్లు రమణమ్మ పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: చిరుధాన్యాలతో తయారు చేసే ఆహారాన్ని తీసుకుంటే ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఎంపీడీవో పీవీ మురళీమోహన్‌కుమార్, ఆమదాలవలస ఐసీడీఎస్ పీవో బాలామణి అన్నారు. పురుషోత్తపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపసర్పంచ్ పైడి నర్సింహప్పారావు, రొట్టవలస సెక్టార్ సూపర్‌వైజర్ జానకి, జిల్లా కోఆర్డినేటర్ మోహన్, వీఆర్వో శ్రీనివాసరావు, మహిళాసంరక్షణ కార్యదర్శి బాలామణి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కోనేరుకు మెట్లు నిర్మించాలని విజ్ఞప్తి

సారవకోట: కుమ్మరిగుంట పంచాయతీ బొంగాడిపేట గ్రామంలోని కోనేరుకు మెట్లు నిర్మించాలని గిరిజనులు తహసీల్దార్ ప్రవల్లికా ప్రియను కోరారు. గ్రామంలో సివిల్ రైట్స్ డేను శుక్రవారం నిర్వహించారు. కోనేరుకు మెట్లు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మెట్లు నిర్మించాలని, దుక్కి యంత్రాలు అందించాలని, మురుగు నీటి కాలువలపై పలకలు వేయాలని కోరారు. ఎంపీడీవో విశ్వేశ్వరరావు, సీడీపీవో హెచ్.కె.కామాక్షి, ఎంఈవో ఎంవీ రమణ, ఏపీఎం గోవిందరాజులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు అరియాపల్లి రాము పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి పరామర్శ

పాతపట్నం: అనంతగిరిలోని చెట్టు వెంకటరావుకు చెందిన 20 ఎకరాల గడ్డివాము గురువారం రాత్రి కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం అనంతగిరి వెళ్లి బాధితుడ్ని పరామర్శించారు. ఆమె వెంట పీఏసీఎస్ అధ్యక్షుడు శ్యామ్‌సుందరావు, ఏఎంసీ చైర్మన్ అర్జునుడు, ఎంపీటీసీ సభ్యురాలు ఆర్.అపర్ణ, సంజీవరావు, రాజు, ఆర్ఐ సునిల్, వీఆర్వో వెంకటరావు ఉన్నారు.

భయాన్ని వీడాలి

పాతపట్నం: పదో తరగతి విద్యార్థులు భయాన్ని విడనాడి పరీక్షలను బాగా రాయాలని స్థానిక పోలీసుస్టేషన్ ఎస్సై ఎన్.కామేశ్వరరావు సూచించారు. ప్రహరాజపాలెంలోని డాక్టర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం టెన్త్ విద్యార్థినులతో మాట్లాడారు. ప్రిన్సిపాల్ అర్చన పాల్గొన్నారు.

కాంప్లెక్స్‌లో బోరు ఏర్పాటు

పాతపట్నం: పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బోరును ఏర్పాటు చేశామని డీఈఈ రవికుమార్ తెలిపారు. రూ.5 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు బి.నారాయణమూర్తి, ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

వెంకన్న ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

నరసన్నపేట: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రెట్టింపు అయింది. గత ఏడాది నవంబర్ నెలలో భక్తులు కానుకలుగా వేసిన ఆదాయాన్ని లెక్కించగా రూ. 1.30 లక్షలు వచ్చింది. శుక్రవారం చేపట్టిన లెక్కింపులో రూ. 2.14 లక్షల ఆదాయం సమకూరిందని ఈవో శివకేశవరావు తెలిపారు. ప్రత్యేకాధికారిగా శ్రీముఖలింగం ఆలయ ఈవో ప్రభాకరరావు వ్యవహరించారు.